సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 21 జనవరి 2025 : పేజీలు 8

# పొలాలకు వెళ్లే రహదారి సమస్యపై విచారణ



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి పంచాయతీ చిటికీవారి పల్లెకు చెందిన కొందరు రైతులకు పొలాలకు వెళ్లే రహదారిని ఓ వ్యక్తి అడ్డుకోవడం తో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి చేరుకొని రహదారి సమస్యపై ఇరువర్గారాలతో చర్చ జరిపారు. పొలాలకు వెళ్లే రహదారి ప్రభుత్వం వేసిన సీసీ రోడ్డు నాదేనని ఈ దారిన ఎవరిని వెళ్లనివ్వనని ఓ వ్యక్తి పట్టుబట్టడం తో సమస్య జటిలమైంది. అధికారులు అతనికి ఎంత నచ్చచెప్పిన వినకపోవడంతో సిసి రోడ్డు నిర్మాణ రికార్డులు పరిశీలించి రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేష్ లో విలేకరులకు తెలిపారు.

## బీసీల సమస్యలపై
# కలెక్టరేట్ ఎదుట మహాధర్నా




**కడప మేజర్ న్యూస్:** గత కొన్నిళ్ళుగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్ని మార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని సత్వరం బీసీ సామాజిక వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించింది. సోమవారం బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డి బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిసి సంఘాలు చెందిన నాయకులు వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు రెడ్డిబాబు దేశ్యాప్తంగా కులగణన నిర్వహించి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల విధానాన్ని తీసుకు రావాలన్నారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటాను తక్షణం అమలు చేయాలన్నారు. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్లలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాని, బీసీ విద్యార్థులకు వంద శాతం ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ ప్రవేశ పెట్టాలన్నారు. మిగతా 2లో




## ఏపీలో మరో 20 యేళ్లపాటు
# టిడిపిదే అధికారం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన
- అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం

**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని అన్నమయ్యజిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు.ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనను చూసి విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు దేశంలో ఏ పార్టీకి ఇవ్వన్నటువంటి అత్యధికంగా 164 స్థానాలని కూటమి ప్రభుత్వానికి ఇచ్చారన్నారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. ఇకపోతే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సాధారణంగా గతంలో పాదయాత్ర చేసిన వారు ముఖ్యమంత్రులయ్యారని, ముఖ్యమంత్రి కావడానికి అన్ని అర్హతలు నారా లోకేష్ బాబుకి ఉన్నాయన్నారు.బ్రిటిష్ పాలన కంటే ఘోరంగా ఉన్న వైసిపి పాలనకు ఎదురొడ్డి మొక్కవోని దీక్షతో మిగతా 2లో

# ప్రత్యేక హోదాయే రాష్ట్రానికి సంజీవని

-పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్, మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు రెడ్డి సాహెబ్




**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్:** విభజనతో ఆర్థికంగా కుదేలయిన ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే అది ఒక్క ప్రత్యేకహోదాతోనే సాధ్యమవుతుంది. అభివృద్ధి అంతా హైదరాబాదులోనే కేంద్రీకృతమై ఉండడం వల్ల ఏపీకి తీరని నష్టం చేకూరింది. కష్టాల కడలి నుంచి గట్టెక్కాలంటే రాష్ట్రానికి ప్రాణవాయువైన ప్రత్యేక హోదాను సాధించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు అర్థం చేసుకోలేక పోతున్నారని రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం వారు ఎందుకు పోరాడలేకపోతున్నారో ప్రజలకు చెప్పాలని పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్, మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం తమ పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగాలైనా, పరిశ్రమలైనా, పన్నురాయితీలైనా ఇలా ఏదైనా ప్రత్యేకహోదాతోనే సాధించగలం అని టిడిపి, జనసేన ఎందుకు అనుకోవడం లేదో మాకైతే అర్థం కావడం లేదన్నారు. విభజన సమయంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పార్లమెంటు సాక్షిగా ఏపీకి ఐదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని మిగతా 2లో

# కోటకొండలో బయటపడిన దేవతా విగ్రహాలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ పరిధిలో సోమవారం ఓ పొలంలో తవ్వుతుండగా రెండు దేవత విగ్రహాలు బయట పడ్డాయి. కోటకొండ పంచాయతీ ఏటిగడ్డపల్లి సమీపంలోని కోట కొండకు చెందిన రంగా రావు, రామస్వామికి చెందిన పొలాల్లో వ్యవసాయ పనులలో భాగంగా తవ్వకాలు మిగతా 2లో






# ఆసుపత్రిని మూసివేసిన జిల్లా ఉపఆరోగ్య శాఖ అధికారి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రైవేట్ హాస్పిటల్‌లో రామాయ పల్లెకు చెందిన కారు రామయ్య ఇంజక్షన్ వికటించి మృతి చెందాడన్న వార్తలకు స్పందించి సోమవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మల్లేష్ విచారణ నిమిత్తం ఆసుపత్రి వద్ద రావడం జరిగింది. డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆ ఇంటి యజమానితో మరియు పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి తో చర్చించి హాస్పిటల్‌ను మూసివేస్తూ స్టిక్కర్ అందించడం జరిగింది. పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత జిల్లా అధికారులు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# పీలేరు పంచాయతీ కార్యదర్శి చొరవతో నిండిన అయ్యప్పనేని చెరువు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు లోని అయ్యప్పనాయన చెరువు పంచాయతీ పాలకులు గాని రైతులు గాని పట్టించుకోకపోవడంతో గత మూడు సంవత్సరాలుగా చెరువు నిండక పంటలు పండలేదు. గ్రామంలోని మురికి నీరు అంతయు చెరువులో చేరి దోమలు ఉత్పత్తి కేంద్రంగా మారింది. కార్యదర్శి గురు మోహన్ గత సంవత్సరం జూలై నెల ఒకటో తేదీన బాధ్యతలు చేపట్టారు. పది రోజులు పాటు పంచాయతీ పరిధిలోని వీధులు కాలువలు తాగునీటి సరఫరా అయ్యప్పనేని చెరువు పరిసర ప్రాంతాలను సిబ్బందితో కలిసి విషయాన్ని తెలుసుకున్నారు. అయ్యప్ప నేని చెరువు కు పించా నది శివరాంపురం వద్ద నిర్మించిన చెక్ డాం నుండి కాలువ ద్వారా చెరువుకు నీరు చేరతాయ కట్టుకాల వీధిలో ఉన్న ఈ కాలువ పూర్తిగా మట్టితో కలుషిత నీరుతో నిండిపోయాయి. దీనివల్ల ఆయప్ప నేని చెరువుకు నీరు చేరడం లేదు. ఇది గమనించిన ఆయన జెసిబి సాయంతో పూడికలపని చేయించారు. అదేవిధంగా ఎల్బీఎస్ రోడ్డు లోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న కాలువల్లో కూడా మట్టి పేరుకుపోవడంతో దానిని కూడా జెసిబి తో తొలగించారు. ప్రస్తుతం కాలువ ద్వారా అయ్యప్ప నాయనా చెరువు పూర్తిగా నీటితో నిండినది. వారం రోజులుగా మొరువ కూడా పోతున్నందున దీనికనసంధానంగా ఉన్న నాలుగు చెరువులు కూడా నిండాయి. ఈ చెరువుల నిండడంతో సుమారు రెండువేల ఎకరాలలో వరి పంట సాగు చేయనున్నారు. అయ్యప్పనేని చెరువులోని మురికి నీరంతా వెళ్లాయి. ఇతను చెరువు చూపడంతో రైతులంతా హర్ష వ్యక్తి చెందుతున్నారు.

# బాల్య వివాహాల అరికట్టుట అంత సులభం కాదు

**కె.వి పల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బాల్య వాహాలను అరికట్టడం అంత సులభం కాదు. ఈ పరిస్థితి సుమారు 100 సంవత్సరాలకు మునుపు ప్రారంభమైనది. ఈ బాల వివాహాలతో పాటు గతంలో సతి సహగమనం కూడా ముఖ్యంగా బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోకులే, గురజాడ అప్పారావు వంటి మహానుభావులు తీవ్ర ప్రయత్నం చేశారు అయితే సతి సహగమనం విధానాన్ని రద్దు చేయగలిగారు. బాల్య వివాహాల వ్యవస్థను రద్దు చేయలేకపోయారు. ఈ బాల్య వివాహాలు అగ్ర కులాలలోనూ, మైనారిటీలలోనూ, బ్రాహ్మణులలోనూ వైశ్యులలోనూ ఒక శాతం కూడా కానరావడం లేదు. వీరికి జ్ఞాన పరిపక్వత ఉండటం ద్వారా వారు తమ పిల్లలను యుక్త వయసు వచ్చిన తర్వాత మేజర్ అయిన తర్వాత వివాహ సంబంధాలు చూసి చేస్తున్నారు. ఎస్టీ తెగలలో యానాది ఎరుకుల సుగాలీలలో ఈ బాల్య వివాహాలు జరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా నిరక్షరాశులుగా దారిద్రరేఖ దివుగా ఉన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీని వారు వీటిని పొందలేకపోతున్నారు. ఇప్పటికీ కూడా అనేక గ్రామాలలో యానాది ఎరుకుల కులస్తులు మామిడి తోటలలో కూలీలుగా ఇటుక బట్టీలలో కూలీలుగా , గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములు వద్ద కూలి పనులు చేసుకొనుచున్నారు. వీరు తమ బిడ్డలను రెండు శాతం కూడా పాఠశాలలకు పంపడం లేదు. వీరు తెల్లవారి లేవగానే తమ ఉపాధి కోసం భార్యాబిడ్డలతో కలిసి వెళుతుంటారు. వీరిలో కుటుంబ నియంత్రణ కూడా ఒక శాతం కూడా లేదు. ఒక్కొక్క యానాది కుటుంబంలో నలుగురి నుంచి ఐదు మంది బిడ్డల వరకు ఉన్నారు. మహిళలు ప్రసవాలకు ఎలాంటి వైద్యశాలలకు వెళ్లకుండా ఇంటి వద్దనే జరుపుకుంటున్నారు. ప్రభుత్వం గ్రామాలలో వైద్యశాలలను ఏర్పాటు చేసింది. ఈ వైద్యశాలలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ప్రతి గ్రామంలో ఉన్నారు. వీరికి ఈ కులస్తుల గురించి బాగా తెలిసిన వీరు పట్టించుకోవడం లేదు. రెండు కాన్పుల తర్వాత అవసరము లేదని నచ్చ చెప్పడం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావడం లో వీరి పాత్ర పూర్తి విఫలమైందని చెప్పవచ్చు. ఈ బాల్య వివాహాల నిర్మూలన విజయవంతం కావాలంటే ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు వీరు ఉన్న ప్రాంతాలలో దృష్టి సారిస్తే కొంతవరకు ఫలితాలను సాధించవచ్చు.

# హెల్మెట్లు వాడాల్సిందే: ఎస్సై నవీన్

**రైల్వే కోడూర్ (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని ఉన్న వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పక హెల్మెట్లు వాడాల్సిందేనని స్థానిక ఎస్సై నవీన్ బాబు అన్నారు. సోమవారం పలుచోట్ల ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేశారు. ప్రాణదారమైన హెల్మెట్లను మరువకుండా తప్పక వాడాలని ఎస్సై అన్నారు. అదేవిధంగా ప్రమాదాలను జరగకుండా ఎంతో హెల్మెట్లు అవసరమని ఆయన అన్నారు. మండలంలోని వాహనదారులు హెల్మెట్లు వాడకపోతే తప్పక జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెట్లను వాడితే ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఎస్సై నవీన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్యేక హెూదాయే రాష్ట్రానికి సంజీవని

**(మొదటి పేజీ తరువాయి)** ప్రకటించారు. దీన్ని సమర్థించిన నాటి ప్రతిపక్షమైన బీజేపీ హెూదా ఐదేళ్ళు కాదు పదేళ్లు ఇవ్వాలని పట్టుబట్టింది. ఆ విధంగా కాంగ్రెస్, బీజేపీలు రెండూ కలిసి రాష్ట్రాన్ని విభజించిన విషయం అందరూ తెలిసిందే అన్నారు.ప్రత్యేక హెూదా వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ప్రత్యేక హెూదా ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇస్తున్న నిధుల్లో 30 శాతం నిధులను మొదట ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రాలకే పంచుతారని,ఆ తర్వాతే మిగిలిన 70 శాతం నిధులను ఇతర రాష్ట్రాలకు అందిస్తారని,ప్రత్యేకహెూదా ఉన్న రాష్ట్రాలకు కేంద్ర నిధులు 90 శాంతం గ్రాంట్లు గాను, 10 శాతం అప్పుగాను వస్తాయని గ్రాంట్ల ద్వారా వచ్చిన సొమ్మును తిరిగి చెల్లించనక్కర్లేదని,లోన్ ద్వారా ఐతే తిరిగి చెల్లించాల్సి ఉంటుందని, ప్రత్యేకహెూదా ఉన్న రాష్ట్రాల్లోని పరిశ్రమలకు భారీగా రాయితీలు ఇస్తారని వారు తెలియజేశారు.100 శాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు లభిస్తుంది. ఇన్ కమ్ ట్యాక్స్ లో కూడా 100 శాతం రాయితీ ఉంటుంది. పన్ను మినహాయింపులు, ఫ్రైట్ రీయింబర్స్ మెంట్ లు దక్కితే పారిశ్రామికవేత్తలు రెక్కలు కట్టుకొని వచ్చి వాలిపోతారు అని చెప్పారు. ప్రత్యేక హెూదాతో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వస్తాయి. లక్షల సంఖ్యలో ఉద్యోగఅవకాశాలు సమకూరుతాయి. పదేళ్ల ప్రత్యేకహెూదాతో ఏపీలోని 13 ఉమ్మడి జిల్లాలు ఒక్కో హైదరాబాదుగా మారతాయని, అప్పుడు ఎవరూ ఉద్యోగాల కోసం వెతుక్కోవాల్సిన పనిలేదని ప్రతికంపెనీ నిరుద్యోగుల కోసం వాంటెడ్ బోర్డులు పెట్టేస్తాయని అంతేగాకుండా పన్నురాయితీలు, ప్రోత్సాహకాల వల్ల మనం కొనుగోలు చేస్తున్న అనేక వస్తువుల ధరలు సగానికి తగ్గుతాయని,కరెంటు సగం ధరకే 20 ఏళ్ల పాటు లభ్యమవుతుందని, వీటితో పాటు ఇంకా అనేక లాభాలు హెూదాతో పొందవచ్చు అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని ప్రజలకు మాట ఇచ్చి మరిచి మోడీ చేతులో కీలుబొమ్మగా మారి చివరికి 11 సీట్లకే పరిమితమైన విషయం టిడిపి జనసేన అగ్ర నాయకులు తెలుసుకోవాలన్నారు. బాబు, పవన్ లు మోడీ చేతిలో కీలు బొమ్మలుగా మారకుండా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కోసం పోరాడితే పోయేదేముంది? పోరాడకపోతే భవిష్యత్తులో జగన్ కు పట్టిన గతే మీకు పడుతుందన్నారు. ప్రత్యేకహెూదా ఉండడం వల్లే ఉత్తరాఖాండ్ రాష్ట్రంలో 2 వేల పరిశ్రమలు వచ్చాయి. తద్వారా ఉపాధి అవకాశాలు 490 శాతం పెరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ కంటే వెనకబడిన రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్ కు ప్రత్యేకహెూదా వల్ల 10 వేల పరిశ్రమలు వచ్చాయి. అలాంటిది 5 కోట్ల ప్రజానీకం గల 972 కి.మీ. సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా లభిస్తే అది పెద్ద సంజీవనేఅవుతుందని లబ్ధి పొందిన రాష్ట్రాల గురించి అల్లా బకష్, రెడ్డి సాహెబ్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

**(మొదటి పేజీ తరువాయి)**యువత, విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ పది శాతం రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలన్నారు. ఎన్నికలకు ముందు బీసీల గురించి ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు ఇంతవరకు బీసీ వర్గాలకు చేసిన మేలు ఏమి లేదని విమర్శించారు. తమ డిమాండ్లను విస్మరిస్తే రాష్ట్రంలోని బీసీలు కూటమి ప్రభుత్వాన్ని కూల దోస్తారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్స్ వీర భాస్కర్, బీసీ మహాసభ వ్యవస్థాపకులు అవ్వారు మల్లికార్జున, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శ్రీనివాసులు, వివిధ సంఘాల నాయకులు షిండే కాంగ్రెస్, ఆంజనేయులు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ఏపీలో మరో 20 ఏళ్లపాటు టిడిపీదే అధికారం

**(మొదటి పేజీ తరువాయి)** రాష్ట్రమంతా యువగళం పాదయాత్ర చేసి టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారన్నారు.నారా లోకేష్ సారధ్యంలో మరో 20 ఏళ్ల పాటు ఏపీలో టిడిపి అధికారంలో ఉంటుందని,2029లో నారా లోకేష్ బాబుని ముఖ్యమంత్రిగా చూస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రి బీటి జనార్దన్ రెడ్డి,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని,పార్టీ కార్యకర్తలు సందేహాలు విడనాడాలని తెలిపారు.అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని,తమ ఉనికిని కాపాడుకునేందుకే వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.జె.వెంకటేష్,సీడ్ మల్లికార్జున నాయుడు, రాటకొండ మధుబాబు, మండ్యం ప్రభాకర్, వై.జి.సురేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి,పూలమురళి, పి.ఆర్.వెంకటశివ, మోహన్ రెడ్డి,రాజారెడ్డి, బాలకృష్ణారెడ్డి, కాశీ శ్రీరామ్ వాల్మీకి,పసుపులేటి శ్రీనివాసులు,తెలుగు యువత నాయకులు శ్రీనాథ్ రెడ్డి,నాదెండ్ల అరుణ్ తేజ్,ఆయూబ్, మహబూబ్ ఖాన్, సికిందర్,శ్రీకాంత్ రెడ్డి,మోడెం శివకుమార్,రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

# కోటకొండలో బయటపడిన దేవతా విగ్రహాలు

**(మొదటి పేజీ తరువాయి)**చేస్తుండగా రెండు రాతి విగ్రహాలు బయటపడ్డాయి. విషయం తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు తరలివచ్చి ఆ విగ్రహాలను శుభ్రపరిచి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ విగ్రహాలు బయటపడిన సమీప ప్రాంతంలో పురాతన ఆలయ ఆనవాళ్లు కాను వస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. విగ్రహాల దొరికిన చోటే త్రవ్వకాలు చేపడితే పురాతన ఆలయానికి సంబంధించిన ఇంకా పలు వివరాలు తెలిసే అవకాశం ఉందని ప్రజలు చెప్తున్నారు.




# సేంద్రియ ఎరువుల వ్యవసాయమే ఆరోగ్యకరం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** నేటి ఆధునిక సమాజానికి సేంద్రియ ఎరువు వ్యవసాయంతో పండించే పంటల ఫల సాయం ఆరోగ్యానికి మంచిదని ఏపీఎం గంగాధర్,ఏవో థామస్ రాజాలు పిలుపునిచ్చారు. సోమవారం ఐకెపి కార్యాలయం ఎదుట ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచర్ ఫామ్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో తయారుచేసిన కూరగాయల స్టాల్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వ్యవసాయం లో భాగంగా విత్తన శుద్ధికి జీవామృతం, చీడపీడల నాశనానికి ఘన, ద్రవ జీవామృతం పిచికారి తో పాటు తెగుళ్ల నివారణకు పుల్లటి మజ్జిగ కోడిగుడ్ల నిమ్మ ద్రావణం ప్రయోజన కార్యగా నిలిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునాథ్ మాట్లాడుతూ మండలంలోని పరుసతోపు పంచాయతీ గోళ్ళ పల్లె, ఎర్రసాని పల్లె, ఎద్దుల వారి పల్లి, కన్నెమడుగు, గుండ్ల పల్లెలలో సేంద్రియ ఎరువుల పంటల సాగు ప్లాంటేషన్లు ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్లో సుమారు 350 ఎకరాలలో పైలెట్ ప్రాజెక్టుగా రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో సేంద్రీయ వ్యవసాయం పై దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మి, ఎల్ఐ రాజు, హెచ్ ఎన్ రుక్మిణి, మోడల్ మేకర్ సుబ్బరాం, సిద్ధమల్లు, రెడ్డప్ప, సుగుణ, నిజాముద్దీన్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రంకింగ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి 14 రోజులు జైలు

**రాజంపేట మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం ఈడిగపల్లి గ్రామానికి చెందిన పోలా సుబ్బరాయుడు కి రాజంపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జ సోమవారం 14 రోజులు జైలు శిక్ష విధించారు. రూరల్ సీ.ఐ మహమ్మద్ అలీ కథనం మేరకు.. ఈ నెల 10వ తేదీన తన సిబ్బందితో మన్నూరు సుదర్శన్ థియేటర్ దగ్గర వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో ముద్దాయి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతూ వచ్చిన సుబ్బరాయుడు తనిఖీల్లో పట్టుబడ్డారన్నారు. ఇతనికి 14 రోజులు జడ్జ జైలు శిక్ష విధించి జైలుకు పంపించినట్లు ఆయన అన్నారు.



# కూరగాయల మార్కెట్‌ను సకాలంలో నిర్వహించాలి : ఏపీ రైతు సంఘం

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి లో కూరగాయలు మార్కెట్ ను రాత్రి ఒంటిగంట సమయములో వేలం పాట పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణారెడ్డి అధ్యక్షులు హరినాధ నాయుడు ఆధ్వర్యంలో సోమవారంజెసికి వినతి పత్రం ఇవ్వడంజరిగింది. ఈ వినతి పత్రంలో కూరగాయల మార్కెట్ యజ మానులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, రాత్రి ఒంటిగంట సమయంలో వేలం పాట పెట్టి తనకు అను చరులుగా ఉన్నటు టవంటి వాళ్ళను బ్రోకర్లు దగ్గర పెట్టుకుని ఇష్టానుసారంగా వాళ్లు రేట్లు పెట్టి పక్కన పెట్టుకుని అదే సరుకు తెల్లారి ఐదు గంటల టైములో కొనసాగిస్తూ రాయ చోటిలో ఉన్నటువంటి



చిన్న చిన్న వ్యాపారస్తులు మండీల దగ్గరికి వస్తే అధిక రేట్లకు వారికి అమ్మ చూపుతు న్నారన్నారు . ఒకపక్క రైతులు నష్టపోయి, మరో వైపున తినేవాళ్లు కూడా నష్టపోతున్నారు న్నారు.ఈ మండి యజ మానులు అధికారులు అండ దండలతో ఇష్టాను సారంగా ప్రవర్తిస్తున్నారు. ఈ విధంగా జరుగు తుంటే మీ సంఘాలు ఏం చేస్తున్నా యని మేము పల్లెల్లోకి పోతే మమ్మల్ని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఉందని జెసికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జెసి మున్సిపల్ ఆఫీసర్ ఏడినిపిలిచి దీని పరిష్కారం చేయమని మమ్మల్ని ఏడి దగ్గరికి పంపడం జరిగింద న్నారు . ఈ విషయం పై ఏం జరిగిందని నా దృష్టికి రావాలని జేసీసానుకూలంగా స్పందించార న్నారు. ఏడి బయటకు వచ్చిన తర్వాత మమ్మలను ఏరి రైతులు ఎవరు ఇచ్చినారు మీరు సంఘాలు మీరు ఉన్నారే తప్ప ఎవరు రైతు లొచ్చినారని మమ్మల్నిప్రశ్ని స్తున్నాడు. ఈ విధంగా జరుగుతూఉంటేరైతులకున్యాయంఎలా జరుగుతుం దోపై అధికారులు విచారించి న్యాయం చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాం. ఇది ఇట్లే కొనసాగి తే మేము రైతులతో మమేకమై ఆం దోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలి యజేస్తు న్నట్లువారు తెలిపారు. ఈ సమావేశానికి రాయచోటి ఏరియారైతునాయకులుమల్లికార్జున్,రాజు, సుధాకర్ ఆంజనేయులు, లక్ష్మిరెడ్డి, రమణ పాల్గొన్నారు.

# వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సంవత్సరాలుగా మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న మారుమూల కాలనీలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోమవారం పర్యటించారు.. బసినికొండపంచాయితీ డ్రైవర్స్ కాలనీలో స్థానికంగా స్థల వివాదంలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండరాదని సూచించారు.తెలుగుదేశం నాయకులు యుగంధర్ ఆహ్వానం మేరకు సోమవారం డ్రైవర్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీలో ప్రభుత్వ స్థలం ఇతరులు కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో దానిపై స్పందించి స్థానికులకే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుం టానని తెలిపారు.అనంతరం అమ్మచెరువు మిట్ట రెండో వార్డులో పరీక్షించిన ఎమ్మెల్యే పది సంవత్స రాలుగా నివాసముంటున్న స్థానికులు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రని, గత పది సంవత్సరాల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నల్లగుట్ట కాలనీ ముందుం టుందని గుర్తు చేశారు.తక్షణ మున్సిపల్ అధికారులు నల్లగుట్ట కాలనీ ప్రాంతంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న మౌనిక వసతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు.వాటిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్ర



మంలోస్కూల్‌కమిటీచైర్మన్ సోనీ,మైనార్టీ నాయకులు హుస్సేన్,ఎస్ఎం రఫీ,గురు మంచూరు, నాయి బ్రాహ్మణసంఘంమంజునాథ్,పూలకుంట్ల హరి, బాబు,మల్లికార్జుననాయుడు,డాన్స్ రెడ్డెప్ప, యర్రబల్లి వెంకటరమణారెడ్డి,నవీన్ చౌదరి,క్రిస్టియన్ మైనార్టీ సెల్‌నాయకులనుజాన్ బాబు,బొమ్మిశెట్టి పురుషోత్తం, శ్రీనివాసుల నాయుడు,రెడ్డి రాయల్, మెడికల్ షాప్ రమేష్,రజక సంఘం నాయకులకు రామ్మూర్తి పెద్ద సంఖ్యలోతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఈఈఈ ఆధ్వర్యంలో మిట్స్ కళాశాల వర్క్‌షాప్ ప్రారంభం

– వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ వెల్లడి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సెమీకండక్టర్ తయారీకి (ఈడిఏ) సాధనాల ఆచరణాత్మక ఉపయోగం అనే అంశంపై ఐదు రోజుల వర్క్‌షాప్ ను సోమవారం ప్రారంభించారు.వర్క్‌షాప్ ను ప్రతిష్టాత్మకమైన (ఐఈఈఈ) వారు ఆద్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవనీత కృష్ణన్, సీనియర్ అప్లికేషన్ ఇంజనీర్,డిజైన్ మరియు ఈడీఏ సపోర్ట్,ఎంటుపుల్ టెక్నాలజీస్ – బెంగుళూరు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు అకడమిక్స్‌కి మధ్యంతరాన్ని తగించడానికి మరియు పరిశ్రమల సమస్యలపై రీసెర్చ్ ద్వార పరిష్కరించి సరైన ఆలోచనలతో ముందుకెళ్లి,మంచి ఫలితాలను రాబట్టడానికి ఇటువంటి టూల్స్ ఎంతగానో ధోహదపడతాయని పేర్కొన్నారు.ఇటువంటి అడ్వాన్స్ డ్ టూల్స్ కొనుగోలు చేసి పీజీ స్టూడెంట్స్ పరిశోధనలు అతిత్వరగా పూర్తి చేయుటకు మంచి అవకాశం ఉందన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పోలిస్తే ఈసీఈ విభాగము విద్యా ర్థులకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని,ముఖ్యంగా వి.ఎల్.ఎస్.ఐ ఎంబెడెడ్ సిస్టమ్స్ పై మెండుగా ఉన్నాయన్నారు.ప్రస్తుతం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్యాబ్ సిటీస్ మంజూరు చేశారని,అవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని త్వరలో అవి అందుబాటులోకి వస్తాయన్నారు.(వి.ఎల్.ఎస్.ఐ ఈడిఏ) టూల్స్‌పై మనం అవగాహన పెంచుకొని,పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు. ప్రస్థుతంఏఫ్యాబ్రికేషన్‌కిఅయినామనం (ఇంటెల్) కంపెనీపై ఆధారపడి ఉన్నామన్నారు.మన ఇండియాలో కొత్త టెక్నాలజీకి సరైన అవగాహన లేదని ఇటు వంటి వర్క్‌షాప్‌లకు హాజరవడం వళ్ల ఇండస్ట్రీలో జరుగుతున్న పరిశోధనలను విద్యార్థులు తెలుసుకొని తద్వారా అధునాతన సాధనాలతో నూతన పరిశోధనలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,కో–ఆర్డినేటర్ డాక్టర్ నాగజ్యోతి,డాక్టర్ నాగశ్వేత,చరన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హౌసింగ్ పీడీ

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** జనవరి 20 వైఎస్ఆర్ జిల్లా కడప పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో హౌసింగ్ పిడి వి రాజారత్నం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించినారని కడప జిల్లా హౌసింగ్ పీడీ వి రాజారత్నం తెలిపారు ఈ సందర్భంగా ఆయన తమ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాల కోసం వేగవంతంగా నూతన పిఎంఏవై 2.0 స్కీం ద్వారా నూతన గృహ నిర్మాణాలు ప్రతి మండలంలో ప్రతి సచివాలయం పరిధిలో ఎమినిటీస్ సెక్రటరీ వద్ద హౌసింగ్ కార్యాలయం నందు ఇల్లు లేని వారి కోసం ప్రభుత్వము స్థలం ఇచ్చి పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నదని ఆయన అన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సొంత హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ సైట్ డీకేటి పట్టా అనుబంధ ఫారం వాళ్ల పేరు పైన కూడా స్థలం కలిగి ఉండి ఇల్లు కట్టుకోవాల్సిందిగా లబ్ధిదారులను కోరారు పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలంటే ప్రజలు రేషన్ కార్డు, పాన్ కార్డు మూడు లక్షల లోపు ఆదాయం కలిగిన ఆదాయ ధ్రువీకరణ పత్రం బ్యాంకు వివరాలు ప్రతి మం డలంలో ఉన్న హౌసింగ్ ఏఈ కి తెలియ జేయాలని సచివాలయం సిబ్బందికి తెలియ



జేయాలని ఆయన అన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పాత్రికేయుల సేవలు మరువలేనివని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కడప హౌసింగ్ డిఇ గోపాల్ కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన నరసింహ ప్రసాద్ పంతగాని



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు తిరుపతి జాతీయ రహదారిపై ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి, మెరుగైన చికిత్స అందే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరిన తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహ ప్రసాద్ పంతగాని.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకం





**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలంలోని మండల ఆఫీసు నందు రెండవ వారం ఏపీఎం సుబ్బలక్ష్మి మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలను ఆకుకూరలను మండల ఆఫీసర్లు ప్రజలు ప్రకృతి వ్యవసాయ స్టాల్‌లలో కొనుగోలు చేయడం జరిగింది ఈ పకృతి వ్యవసాయంలో పండించిన పంటలనుతినడంవలనఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని పకృతి వ్యవసాయ మండలఇంచార్జ్‌పి.మస్తాన్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది.

## మొలకలచెరువు మండలంలో పిచ్చికుక్క హల్చల్ 26 మందికి గాయాలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువు మండలంలో ఒక పిచ్చి కుక్క హల్చల్ చేసి 26 మందికి గాయా లు చేసింది. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వ్యక్తులు దేవుల చెరువు గ్రామానికి చెందిన ఏ మంజుల, అడవి చెరువుకు చెందిన ఎస్ లోకేష్,గట్టుకింద పల్లి కె చంద్రారెడ్డి, అడవి నయన్ చెరువుపల్లి డి వెంకటలక్ష్మి, జి



వెంకటప్ప, చవుడసముద్రం బి గంగాద్రి, ఎస్ అంజన్న , శ్రీనివాసులు, ఎస్ మహమ్మద్ వీరు ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రి నందు స్టాఫ్ నర్స్ కే నిర్మల టీటీ ఇంజక్షన్ వేసి తదుపరి చికిత్స కోసం మదనపల్లి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా మారింది. వీరినిపరామర్శించిన టిడిపి శ్రేణులు మాజీ ఎంపీటీసీ చాంద్బాషా, మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, బుర్ర రమణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# రూ.48 లక్షల వ్యయంతో లైబ్రరీ,సైన్స్ ల్యాబ్ భవనాల నిర్మాణం




– భూమిపూజ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రూ.48 లక్షలతో లైబ్రరీ,సైన్స్ ల్యాబ్ భవనాల నిర్మాణానికి సోమ వారం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా భూమిపూజ చేశారు.మహా కుంభమేళా నుండి తీసుకొచ్చిన జలంతో పూజలు నిర్వహించడం ప్రత్యేకతను సంతరిం చుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేసే ప్రక్రియలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిం చడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునాతన హంగులతో లైబ్రరీ,సైన్స్ ల్యాబ్ భవనాల నిర్మాణానికి రూ.48 లక్షలు నిధులు మంజూరు చేయడం శుభపరిణామమన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఇప్పటికే డైనింగ్ హాల్ నిర్మాణం దాదాపు పూర్తి చేయడం జరిగిందన్నారు.పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందిం చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, హెచ్.ఎం. సుబ్బారెడ్డి, ఎస్టీయు రాష్ట్ర నాయకులు ఆర్.వి.రమణ,టిడిపి నాయకులు నవీన్ చౌదరి, యర్రబెల్లి వెంకట రమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప,కంచర్ల మల్లికార్జున నాయుడు,కత్తి లక్ష్మన్న, చుక్కా విజయ్ కుమార్, సురేందర్‌రెడ్డి,మల్లికార్జున,గురు మంచు,పూలకుంట్ల హరిబాబు,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తికి ఘనస్వాగతం పలికిన ఆర్.జె.వెంకటేష్

– కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం మదనపల్లి పట్టణం,దేవతా నగర్ నందు గల టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు హాజరుకాగా ఆర్.జె.వెంకటేష్ ఆయనకు శాలువాతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆర్.జె.మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి గాడి తప్పిందని,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అభివృద్ధి,సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.ముఖ్యంగా రాజధాని అమరావతి,పోలవరం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని,విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నిధులు మం జూరు,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో సమర్థ వంతంగా పనిచేస్తున్నారని,రాష్ట్రంలో 27 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు వేయడం జరుగుతుందన్నారు.ఇకపోతే తిరుమలలో ముం తాజ్ హోటల్ ఏర్పాటుకు అనుమతులు రద్దు చేయాలన్నారు.గత ప్రభుత్వం హోటల్ నిర్మాణ అనుమతులు రద్దు చేస్తే,ప్రస్తుతం మళ్లీ అను మతులు ఇచ్చారన్నారు.దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి ముంతాజ్ హోటల్ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని,తద్వారా సనాతన ధర్మాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇకపోతే రాజంపేట పార్లమెంటు పరిధిలో కూటమి పార్టీలు ఐకమత్యంగా ముందుకు సాగి స్థానిక సంస్థల ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తెలుగురైతు రాష్ట్రకార్యనిర్వహకకార్యదర్శిరాటకొండ మధుబాబు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మండ్యం ప్రభాకర్,పూల మురళి,మల్లూరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# పాడి రైతులకు వరం పశువైద్య శిబిరాలు



అంగళ్ళు పశువైద్య సహాయ సంచారకులు డా.శ్రీధర్ రెడ్డి

**కురబలకోట, మేజర్ న్యూస్ :** పాడిరైతుల పాలిట కల్పతరువు ఈ పాసు ఆరోగ్యశిబిరాలని అంగళ్ళు పశువైద్య సహాయ సంచారకులు డా.శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కురబలకోట మండలం ఎర్రబెల్లి మరియు ఎనుములవారి పల్లి లో పాసు ఆరోగ్య క్యాంపు లను నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో ఇలాంటి క్యాంపు లను నిర్వహిస్తుందన్నారు.పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పాడి రైతులు అభివృద్ధి పథంలో పయనించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై జి సురేంద్ర మాట్లాడుతూ పశువుల అభివృద్ధి కోసం పప్రభుత్వం నిధులను అధికంగా కేటాయిస్తోందన్నారు.వాటిని సద్విని యోగం చేసుకొని పాడిరైతులకు సహాయ సహకారాగాలుఅందించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కురబలకోట పశువైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి పాడి రైతూ పశువుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ఎలాంటి తమను సంప్రదిస్తే వెంటనే స్పందిస్తామన్నారు.ఈ శిబిరాలు ఈ రోజు నుండి జనవరి 31వ తేదీ వరకూ జరగనున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో డా.నవ్యశ్రీ,సిబ్బంది కార్తీక్, మంజుల,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కూటమి కార్యకర్తలు మండల కేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రధాన కూడలి వద్ద వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు మేడ.విజయ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయనకు మండల కూటమి కార్యకర్తలు బాణా సంచాలతో, పూల దండలతో స్వాగతం పలికి శాలువా కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ నాయకుడు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రాజకీయంలో ఎన్నో పదవులు అలంకరించాలంటూ ఆకాంక్షిస్తూ సంతోషకరంగా వేడుకగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన తన కార్యకర్తలతో కలిసి శ్రీ కోదండరామ స్వామి దర్శనార్థం ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ ప్రదక్షిణ గావిస్తూ స్వామి వారి వద్దకు తీసుకెళ్లారు. ఆయన గోత్రనామాలతో శ్రీ కోదండ రామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ గావించి వేద ఆశీర్వచనం గావించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు., గంగిరెడ్డి, దున్నుతుల .రఘురామిరెడ్డి, వెంకటేశ్వర్లు,పత్తి.కృష్ణ,చౌడయ్య,కత్తి .అయ్యావారయ్య, నాగబాబు, నాగార్జున, పసుపులేటి. సుబ్బరాయుడు( టీ చిన్న), మామిడి. మదన్మోహన్ రెడ్డి, తులసి .దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు


– లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్‌సర్జరీలుచేయడంతోలయన్స్‌కంటిఆసుపత్రినందు దృష్టిలోపాలను గుర్తించడానికిగాను ఉచిత కంటి పరీక్షలు చేయడం జరుగుతోందని లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మెన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. సోమవారం లయన్స్ కంటి ఆసుపత్రిలో 25 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు కంటి వైద్యులు నివేదిత పర్యవేక్షణలో వారికి దృష్టి పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించి వారిని ఇండ్లకు పంపడం జరిగింది.అలాగే నేడు కూడ అంధత్వ సమస్యతో బాధపడే వారిని గుర్తించడం కోసం ఉచిత కంటిపరీక్షలునిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిమాట్లాడుతూఅంధత్వాన్నిరూపుమాపేలక్ష్యంతోఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.కంటిలో పొరలు,శుక్లాలతో ఇబ్బంది పడుతున్న వారు లయిన్స్ క్లబ్ నందు జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ పిఆర్‌ఓ గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన కోదండ నాయుడు

సన్మానించిన రాష్ట్ర ప్రైవేటు పాఠశాల వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి కోదండ నాయుడుని విక్టరీ హై స్కూల్ కరస్పాండెంట్ మరియు రాష్ట్ర ప్రైవేటు పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మరియు ధరణి స్కూల్ కరస్పాండ్ సుకుమార్ తో కలిసి శాలువా మెమొంటోతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల 2 వ విద్యాశాఖ అధికారి సుందర్ బాబ్జి కూడా పాల్గొనడం జరిగింది.

# పీలేరు ఏపీవోగా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం ఉపాధి హామీ అధికారిగా అశోక రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇతను వీకోట మండలం పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీఓ తిరుపతి జిల్లా ఎరావారి పాలెం మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద పేదల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని ప్రత్యేకించి ఈ పథకం మొత్తం రైతుకు ఉపాధి కూలీలకు సంబంధించినదని రైతులు తమ తమ భూములలో ఎండాకాలంలో ఇంకుడు గుంతలు మామిడి మొక్కలు, ఇతర ఉద్యానవన పంటలు, పెంచుకొనుటకు ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలు త్రవ్వి భూమి చుట్టూ కల్ల వేసి, చెట్లకు నీటి వసతి లేని చోట ట్రాక్టర్ లో తోలించి వాటికి సరఫరా చేయుట, చెరువులలో కుంటలలోని సారవంతమైన మట్టిని తమ భూములకు తోలించుకుంటే ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లిస్తామని భూమి చుట్టూ ఇంకుడు గుంతలు , తదితర సదుపాయాలు ప్రభుత్వం రైతులకు వంద రోజులు పని కింద కల్పించిందని ఇదివరలో పెండింగ్‌లో ఉన్న రైతులకు ఇవ్వాల్సిన బిల్లులను త్వరలో మంజూరు చేస్తామని అశోక్ రెడ్డి తెలిపారు.

# సూర్యనారాయణ కల్లబొల్లి మాటలకు ఉద్యోగులు మోసపోవద్దు

### ఏపీజీఈఏ సంఘం జిల్లా కార్యదర్శి టి విన్సెంట్ కుమార్, రామాంజనేయులు



కడప, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులు కాని వారిని, సంఘం లో సభ్యులుగా చేరని వారిని సమీకరించి, వాళ్ళే ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘ సభ్యులుగా చూపిస్తూ, సమావేశ మందిరాన్ని నింపి దాన్నే ప్రభుత్వ ఉద్యోగుల సభగా చిత్రీకరించడం కేఆర్ సూర్యనారాయణ, రమేష్ కుమార్లకు అలవాటుగా మారిందని ఏపీజీఈఏ సంఘం జిల్లా కార్యదర్శి టి విన్సెంట్ కుమార్, రామాంజనేయులు ఆరోపించారు. ఈ మేరకు జిల్లా సంఘం సోమవారం మీడియా సమావేశం నిర్వహించింది. అధ్యక్షులుగా చలామణి అవుతున్న సూర్యనారాయణను ఇదివరకే సంఘం నుండి బహిష్కరిస్తూ బుద్ధి చెప్పినా వారి వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు టి.విన్సెంట్ కుమార్, రామాంజనేయులు ఏద్దేవా చేసారు. గత ప్రభుత్వంలో దాచుకున్న ఉద్యోగుల సొమ్ములు జిపిఎఫ్, జిపిపిఎఫ్, ఏపీజిఎల్ లు పోయాయాని, వారి ప్రమేయం లేకుండా డబ్బులు కాజేశారని చెబుతూ ప్రభుత్వం పై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆలాగే ప్రతినెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు విడుదల చేసేలా చట్టాలను చేయాలనీ గొంతు చించుకున్న సూర్యనారాయణ గొంతు నేడు ఎందుకు మూగబోయిందని వారు ప్రశ్నించారు. మరోసారి ఉద్యోగులను మోసం చేయడానికి, అయోమయంలో పడ వేయడానికి మళ్ళీ జిల్లాలలో సమావేశాలు పెడుతూ మరో సరికొత్త నాటకానికి తెర తీశారని వారు విమర్శలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చీల్చి, సంఘాన్ని నిర్వీర్య పరుస్తూ వ్యవహరించడాన్ని తాము ఎంతమాత్రము సహించేది లేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆస్కార్ రావుల నాయకత్వంలోనే తాము పనిచేస్తా మన్నారు. ప్రతి పక్ష నాయకుడుగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడును తీవ్రంగా విమర్శించిన సూర్య నారాయణ నేడు మరలా ముఖ్యమంత్రి కాగానే కాకాపట్టి ఆయన పై ఉన్న క్రిమినల్ కేసును రద్దు చేయించు కోవడం ఈ రాష్టంలో ఉద్యోగులందరికీ తెలిసిన విషయమే అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల వివిధ కేడర్ల ఉద్యోగులు బహిష్కృత అధ్యక్షుడు సూర్యనారాయణ కల్లబొల్లి మాటలకు, మోసపూరిత మాటలకు, ప్రలోభాలకు గురికావద్దని ఈ సందర్భంగా వారు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలు రూ. 2800 కోట్లలో సంక్రాంతి కానుకగా రూ.1320 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లింపు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అలాగే పెండింగ్ డీఏలను, పిఆర్సి కమిటీని త్వరలో పూర్తి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు..

# రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా నిర్వహించే భూముల రీ సర్వే అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ సూచించారు. సోమవారం మండలంలోని భూ రీ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కు ఎన్నికైన శివాలపల్లి గ్రామంలో రీ సర్వేను ఏడి,ఆర్డీఓ ప్రారంభించారు.అనంతరం తహసీల్దార్ సరస్వతీ ఆధ్వర్యంలో రైతులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా రీ సర్వేకు హాజరు కావాలని సూచించారు.రైతులు గ్రామాల్లో లేకపోయినా ఈ విషయాన్ని సర్వే సమయానికి వారికి తెలియజేసి వారు వచ్చేల చూడాలని అధికారులను ఆదేశించారు.రీ సర్వేలో భూముల సమస్యలు ఉంటే రెవిన్యూ సిబ్బందికి తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.అనంతరం రైతులతో కలిసి రీ సర్వేను పరిశీలించారు.శివాలపల్లి గ్రామంలో 897.28 ఎకరాల భూమి ఉందని 389 ఖాతాలు ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ,మండల సర్వేయర్ సోమశేఖర్, సర్వేయర్లు, విఆర్ఓలు, విఆర్ఎలు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పశుపోషకులు పశువుల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలి

### పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు టీ.వీ రమణయ్య





చెన్నూరు, మేజర్‌న్యూస్: పాడి పశువులు ఉన్న రైతులు వాటి ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు టీ.వీ రమణయ్య పేర్కొన్నారు. మండలంలోని శివాలపల్లి గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని శివాలపల్లి సర్పంచ్ ముమ్మడి సుదర్శన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య శిబిరంలో భాగంగా పశువులకు సాధారణ చికిత్సలు,గర్భకోస వ్యాధి చికిత్సలు,కృత్తిమ గర్భధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు.అంతేకాకుండా గొర్రెలకు,మేకలకు, నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పశుపోషకులు ఇలాంటి పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశు వైద్యులు తెలిపిన సూచనలు సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు జె.ఎర్రపురెడ్డి,వి ఎల్ వో లు విద్యాసాగర్, సి.రమణయ్య,ఏ హెచ్ ఏ లు మోహన్ కళ్యాణ్,హరిత, రవి,జీవన్,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

### కెసికెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర కూటమి ప్రభుత్వం పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని కెసికెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో సోమవారం పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ శిబిరాల ద్వారా పశువులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందన్నారు పశుసంవర్ధక శాఖ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ కె.వి. బ్రహ్మం మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు పశు ఆరోగ్య వైద్య శిబిరాలను గ్రామపంచాయతి స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులకు చికిత్సలతోపాటు సాధారణ చికిత్సలు అందిస్తామన్నారు గర్భకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న పశువులకు ఈ శిబిరం ద్వారా ప్రయోజనం జరుగుతుందన్నారు శాస్త్రీయ యాజమాన్యంతో పాటు పశు వైద్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు ఈ పశు ఆరోగ్య వైద్య శిబిరంలో 42 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు 32లేగదూడలకునట్టలనివారణమందులుతాపించడం జరిగిందని పశు వైద్య అధికారి టి లక్ష్మీదేవి తెలిపారు ఈ శిబిరంలో రాజుపాళెంఏడి వెంకటేశ్వర్లు పశు వైద్య సిబ్బంది కె రెహానా బేగం బి.జాషువా టి. శివనందు రైతులు పాల్గొన్నారు

# వైవీయూకు రూ.3.5 లక్షలు అందజేసిన ఆచార్య కేతు కుటుంబం



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ప్రతిభావంతులకు కేతు విశ్వనాథరెడ్డి పేరిట స్మారక బంగారు పతకం..నగదు బహుమతి వైవియూ తెలుగు శాఖలో ప్రతిభావంతులకు ప్రతి ఏటా కేతు విశ్వనాథరెడ్డి పేరిట స్మారక బంగారు పతకం, నగదు బహుమతి అందజేసేందుకు ఆయన కుమారుడు కేతు శశికాంత్ రూ. 3.5 లక్షల చెక్కులను యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ మేరకు ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి సమక్షంలో విద్యాలయ ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి కేతు శశికాంత్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం చెక్కులను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేఎస్వీ కృష్ణారావు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాత విద్యావేత్త, ప్రముఖ రచయిత, సాహిత్య విమర్శకుడు, అధ్యయనశీలి తెలుగు సాహిత్య, సాంస్కృతిక అధ్యయనశీలి ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి పేరిట అవార్డు నెలకొల్పడం సంతోషదాయకమన్నారు.సాంస్కృతిక వారసత్వానికి బలమైన పునాది వేసిన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి చిరస్మరణీయుడన్నారు. మాతృ భాషను, ప్రతిభావంతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.యూనివర్శిటీలోని తెలుగు విభాగంలోని విద్యార్థుల్లో అకడమిక్ ఎక్సలెన్స్‌ను గుర్తించి రివార్డ్ చేయడం గోల్డ్ మెడల్ లక్ష్యమన్నారు. అవార్డు, నగదు బహుమతి తో పాటు, భాషాభివృద్ధికి ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఆచార్య రఘునాథ రెడ్డి మాట్లాడుతూ కేతు విశ్వనాథరెడ్డి చేసిన అమూల్యమైన కృషి ,చెరగని ముద్ర వేసిందని, భావి తరాలకు పండితులకు, రచయితలకు స్ఫూర్తినిస్తుందన్నారు. దివంగత ప్రొఫెసర్ కేతు విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు కేతు పద్మావతమ్మ (భార్య), కేతు శశికాంత్ (కొడుకు), శ్రీమతి కేతు మాధవి (కుమార్తె), శిరీష (కుమార్తె) లను వారు అభినందించారు. ఈ సందర్భంగా కేతు శశికాంత్‌ను సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎ.జి.దాము పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సిపి నాయకుడు పరామర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ



బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్ : సోమవారము అట్లూరు మండలం వరికుంట గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సి.పి నాయకుడు భాస్కర్ రెడ్డి సోదరుడు కాలుకు ఇన్ఫెక్షన్ సోకి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ. వీరి వెంట జడ్‌పిటిసి ఆందూరి రామకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,జె.సి.యస్ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, నాయకులు పెంచల్ రెడ్డి, డీలర్ రామకృష్ణ రెడ్డి, గజ్జల నరశారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టీడిపి నాయకులు నారా లోకేష్‌కు డిసిఎం పదవి అడగడం సమంజసం

### పవన్‌ను డిసిఎం పదివి నుండి తొలగించడం సమంజసం
### మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఉప ముఖ్యమంత్రి పదవి అనేది ఆరవ వేలుతో సమానమని డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. నారా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి అడగడం అనవసరమని ముఖ్యమంత్రి పదవి అడగడం సమంజసం అని అన్నారు. పవన్ కళ్యాణ్‌ను డిప్యూటీ సీఎం పదవి నుండి తొలగించాలని అడగడం సమంజసం అన్నారు. డిప్యూటీ సీఎం పదవి ఆరవ వేలు లాంటిదని అడ్డమే తప్ప ఉపయోగం లేదనీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి చెప్పారన్నారు. భారత రాజ్యాంగంలో ముఖ్యమంత్రి మంత్రుల ప్రస్తావన ఉంది కానీ ఉపముఖ్యమంత్రి ప్రస్తావన లేదన్నారు రాజ్యాంగంలోని 164 అధికరణ క్లాజ్ 1 ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారన్నారు. ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను గవర్నర్ నియమిస్తారు అంతేగాని ఉప ముఖ్యమంత్రిని నియమించరని అన్నారు. ఈ పదవికి ప్రోటోకాల్ ఉండదని అదనపు అధికారాలు, హక్కులు బాధ్యతలు ఉండవన్నారు ప్రమాణస్వీకారం కూడా ఉండదన్నారు. పవన్ కళ్యాణ్ కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయలేదన్నారు అటువంటి ఆరోవేలు లాంటి ప్రోటోకాల్ లేనటువంటి రాజ్యాంగ ప్రతిపత్తి లేనటువంటి డిప్యూటీ సీఎం పదవిని లోకేష్ కు ఇవ్వాలని కోరడం అనవసరం అన్నారు. లోకేష్ మీద ప్రేమ ఉంటే ఆయన పరిపాలన సామర్థ్యం మీద అంత నమ్మకం ఉంటే టిడిపి నాయకులు లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వమని అడగాలన్నారు లేదా పవన్ లోకేష్‌కు పోటీదారుడు అవుతున్నాడు, ఆయన తగ్గించాలని అనుకుంటే పవన్ కళ్యాణ్ నుండి డిప్యూటీ సీఎం పదవిని లాక్కోవాలి కానీ డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అడగడం అనవసరం హాస్యాస్పదమన్నారు.

## పుల్లయ్యతోటలో పందుల స్వైరవిహారం



వేంపల్లి, మేజర్‌న్యూస్ :వేంపల్లి పట్టణంలోని పుల్లయ్య తోటలో చెత్త చెదారం పేరుకుపోయింది నెల రోజులుగా చెత్తను ఎత్తడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చెత్త ఎక్కువ కావడం వల్ల పందులు అక్కడ స్వైర విహారం చేస్తున్నాయి. దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ఇప్పటికే చిన్నపిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని కనీసం వారానికి ఒక సారి కూడా పంచాయతీ సిబ్బంది చెత్తను ఎత్తడం లేదని వాపోతున్నారు. పేరుకుపోయిన చెత్తను పంచాయతి సిబ్బంది తొలగ్గించి చెత్త కుండీలను ఏర్పాటు చేయాలని పుల్లయ్య తోట వాసులు కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థికంగా దోహదపడుతుంది

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత





పులివెందుల, మేజర్‌న్యూస్ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 22,17,000/- 22 లక్షల 17000 రూపాయల చెక్కులను తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవ రెడ్డి వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకుఆర్థికంగా ఎంతో గానో దోహదపడుతుందని కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు వైద్యం అందుతుందని తెలిపారు. ఎన్ డి ఏ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పుకొచ్చారు అలాగే పులివెందుల నియోజకవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ మరియు ఎల్‌ఓసిల విషయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా సేవాదళం అధ్యక్షులుగా శ్రీకాంత్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సేవాదళం అధ్యక్షులుగా నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈసందర్భంగా పోరుమామిళ్ల పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి తన శాశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలచెరువు సర్పంచ్ వేణుగోపాల్ యాదవ్, చింతలచెరువు ఉప సర్పంచ్ రవికుమార్ రెడ్డి సుబ్బారెడ్డి, సునీల్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి బిల్డింగ్‌లకు నిధులు మంజూరు చేయండి

### అంబేద్కర్ సేనరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీలోని సుందరయ్య కాలనీ, రజాసాహెపేట తిరువెంగళపురం లోని అంగన్వాడి బిల్డింగులు స్లాబ్ వరకు వేసి ఆగిపోవడం జరిగిందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినను కనీసం వాటి వైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అంగన్వాడి పాఠశాలలను తనిఖీలు నిర్వహించి, పిల్లలకు సరైన సౌకర్యాలు కల్పించి, ఎక్కడైతే బిల్డింగులు కూడా లేని గ్రామాలలో వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అస్తవ్యస్తంగా ఇష్టానుసారంగా నడుపుతున్న అంగన్వాడి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## యోగివేమన జయంతిని ప్రభుత్వం మర్చిపోవడం చాలా బాధాకరం



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజాకవి యోగివేమన తన నీతి పద్యాలతో అందరినీ ఆకట్టుకున్నారని, అలాంటి ప్రజా కవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం మర్చిపోవడం చాలా బాధాకరమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సర్వోత్తమ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పులివెందుల పట్టణంలో వారు మాట్లాడుతూ 2023లో గత ప్రభుత్వం 164 జీవో ద్వారా యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని, ప్రస్తుత ప్రభుత్వం యోగి వేమన జయంతిని మరిచిపోవడం విచారకరమన్నారు. యోగి వేమన నీతి పద్యాలతో ప్రజల జీవనశైలి, మంచి నడవడిక, ప్రజలలో మార్పు గురించి తెలియజేశారని, అలాంటి ప్రజాకవి యోగివేమనను ప్రభుత్వం మరిచిపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యోగి వేమన జయంతిని అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. వేమన మహాకవి ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని జయంతి ఉత్సవాలు చేయకపోవడం పద్ధతి కాదన్నారు. వాన చినుకు.. వేమన పద్యాలు తెలియని తెలుగు వారు ఉండరన్నారు. అలాంటి విశ్వ కవి జయంతిని ప్రభుత్వం మరిచిపోవడం చాలా బాధాకరమైన విషయమని, ఒక తెలుగు వారిగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## దొంగతనాలు జరగకుండా ముందస్తు భద్రత పాటించాలి

### బ్యాంక్ సిబ్బందికి వేంపల్లి ఎస్సైలు సూచనలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణ పరిధిలోని పలు బ్యాంకుల మేనేజర్ మరియు సిబ్బంది తో వేంపల్లి ఎస్సైలు తిరుపాల్ నాయక్,రంగారావులు సమావేశం నిర్వహించారు.బ్యాంక్ లో ఎటువంటి భద్రతా నియమాలను పాటిస్తున్నారు దొంగతనాలు జరగకుండా ముందస్తు భద్రత ఏర్పాట్లను గురించి బ్యాంక్ సిబ్బంది కి తెలియజేశారు.అపరిచిత వ్యక్తులు పై అనుమానం కలిగినపుడు పోలీసులకు తెలియజేయాలని ప్రతి రోజూ సిసీ టివి లను బ్యాంక్ మేనేజర్ పర్యవేక్షిస్తూ ఉండాలని ఎస్సైలు సూచించారు.

# ఆర్కే వ్యాలీ ప్రొఫెసర్‌కు సావిత్రి బాయి పూలే జాతీయ ప్రతిభ అవార్డు

### అభినందించిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్




వేంపల్లి, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో కంప్యూటర్ సైన్స్ విభాగం నందు పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చల్లా రత్నకుమారి కి ప్రతిష్టాత్మకమైన సావిత్రి బాయి పూలే అవార్డు దక్కింది. ఎస్‌పిఓటిఎల్ సంస్థ రత్నకుమారి ప్రతిభను గుర్తించి ఈ అవార్డు కు ఎంపిక చేశామని తెలిపారు.ఎస్‌పిఓటిఎల్ వ్యవస్థాపకుడు డా.నాగయ్య ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీన గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిర్ లోని అసెంబ్లీ హాలు లో అవార్డుల మహోత్సవ కార్యక్రమం చేపట్టారు.గుంటూరు,కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ లక్ష్మణ రావు, నాగయ్య చేతుల మీదుగా ఈ అవార్డును ఆమెకు అందించారు. తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె అన్నారు.అవార్డు అందుకున్న రత్నకుమారి నీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మరియు పరిపాలన అధికారి రవికుమార్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

# మానవసేవే మాధవసేవ



బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్ : గంటా రాశేఖర్ వారి తండ్రి గంటా శ్రీరాములు వారి జ్ఞాపకార్థమై ప్రతి సోమవారము మధ్యాహ్నము పాదాచారులకు, పేదవారికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోమవారం యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవాన్ని ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న గంటా రాజశేఖరును అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఎ. సత్తార్, షబ్బీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ శాశ్వతసభ్యత్వం తీసుకున్న మాజీ మండలాధ్యక్షుడు ముడమాల రమణారెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం వరుకుంట్ల పంచాయతీ నాయన పల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ముడమాల రమణారెడ్డి తెలుగుదేశం పార్టీకి లక్ష రూపాయలు చెల్లించి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె విజయమ్మ చేతులమీదుగా శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఒంటెద్దు భారతి మరణించిన ఆమె నేత్రాలు సజీవం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామానికి ఒంటెద్దు భారతి (54 సంవత్సరాలు) సోమవారం మరణించడంతో ఆమె భర్త సుబ్బారెడ్డి, తల్లి సులోచనమ్మ, కుమారుడు నాగార్జున రెడ్డి, కుమార్తె లు శివతులసి, చంద్రికా రాణి, అల్లుళ్ళు అల్లుళ్ళు హరినాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చెల్లెల్లు సరళ, శారద, శ్యామల లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యానికి తక్షణమే శ్రీకారం చుట్టేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే నేత్రదానం కోసం అంగీకరించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే అంత్యక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది. కావున ఈ నేత్రదానం అనే పుణ్య కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, గ్రామస్థులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పింఛన్‌దారులకు వైద్య పరీక్షలు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని కడప జిల్లా నుండి పీజీ వైద్యాధికారులు డాక్టర్ షీలా, డాక్టర్ రవి, లింగాల డాక్టర్ సుభాషిని, 15000 తీసుకుంటున్న పింఛన్ దారులు లింగాల మండలంలో 18 మంది మంచానికి పరిమితమైన పింఛన్దారులు ఉన్నారు. వారిని వెరిఫికేషన్ చేయడం జరిగిందని వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, కుసుమ కుమారి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాల సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగుశాఖ పరిశోధకురాలు వేలూరు భారతికి డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధకురాలు వేలూరు భారతికి విశ్వవిద్యాలయం డాక్టరేటు డిగ్రీ ప్రదానం చేసింది.వైవీయూ తెలుగుశాఖ ఆచార్యులు టి.రామప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో " ఒక శతాబ్దపు రాయలసీమ కథానిక-స్త్రీ (1926 నుండి నేటి వరకు) అనే అంశంపై ఈమె చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు వైవియూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు తెలిపారు.నెల్లూరుజిల్లా ఆత్మకూరు కు చెందిన భారతి అధ్యాపకురాలిగా పనిచేస్తూ పార్టుటైమ్ పిహెచ్.డి. పరిశోధన చేశారు. పరిశోధనలో భాగంగా ఈమె రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా విశ్వవిద్యాలయ వి.సి. ఆచార్య కె. కృష్ణారెడ్డి,రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ,వైవీయూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. రఘు నాథ రెడ్డి, తెలుగుశాఖ ఆచార్యులు,పరిశోధకులు భారతిని అభినందించారు.

# వృద్ధ సాధువును ఆదుకున్న పోలీసులు

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం గిద్దలూరు రోడ్డు నందు తెలుగు గంగ కాలువ వద్ద నిన్న రాత్రి కంప చెట్లలో ఇరుక్కున్న సాధువు పశుపతి (67) వృద్ధుడు నెల్లూరు జిల్లా కు చెందిన వ్యక్తి. కలసపాడు పోలీసులు మోమిన్ హుస్సేన్, జగదీష్ రైతు పొలం దగ్గరికి వెళ్లి వస్తున్న ఒక వ్యక్తి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన పోలీసులు కంపచెట్ల నుంచి బయటికి లాగి 108 కు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన విషయం తెలుసుకొని సాటి ఉద్యోగస్తులు పై అధికారులు వీరిద్దరికి అభినందనలు తెలిపారు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారు చేసిన సహాయం మరువ లేనిదని పేర్కొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించవద్దు

### మున్సిపల్ ఎన్నికల ధ్యేయంగా తెదేపా నాయకులు కార్యకర్తలు పనిచేయాలి
### టిడిపి కడప తెలుగు యువత జనరల్ సెక్రెటరీ అక్కుల గారి విజయ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : మున్సిపల్ ఎన్నికల ధ్యేయంగా తెదేపా నాయకులు కార్యకర్తలు పని చేయాలని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎటువంటి వారినైనా ఉపేక్షించవద్దు అని టిడిపి కడప తెలుగు యువత జనరల్ సెక్రెటరీ ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మాట్లాడుతూ పులివెందులలో గత కొన్ని రోజులుగా అసాంఘి కార్యక్రమంలో తెదేపా పేరు వినిపిస్తుందని మా దృష్టికి వచ్చిందని ,అసాంఘిక కార్యక్రమాలకు నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవికి కానీ టిడిపి నాయకులకు గానీ ఎటువంటి సంబంధం లేదు అని, అసాంఘిక కార్యక్రమాలలో ఎవరి పేరైన వాడితే పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోండి అని తెలుపుతూ, గతంలో మట్కా పై ఉక్కు పాదం మోపిన పోలీసులు అదే కోవలోనే అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలని తెలియజేశారు.

# హుండీల ద్వారా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంకు రూ. 22,30,585, ఆదాయం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్వి విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్న కానుకలను రెండు నెలలు, సంబంధించి ఏడు హుండీలను లెక్కించగా వచ్చిన ఆదాయము22,30,585 రూపాయలు బంగారు 3.200 మిల్లీ గ్రాములు, వెండి 90 గ్రాములు వచ్చినట్లుగా దేవస్థానం మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి తెలిపారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ రాజంపేట ఇన్స్పెక్టర్, జనార్ధన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భక్తులు , పూర్వపు మఠాధిపతులు, కుమారులు వీరభద్రయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి గోవిందస్వామి, బ్యాంకు సిబ్బంది భక్తులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు..!

## అర్బన్ సీఐ రాజగోపాల్

బద్వేల్ మేజర్ న్యూస్ . బద్వేల్ పట్టణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవా రము నాలుగు రోడ్ల కోడలి నందు వాహనాల తనిఖీ లు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులుమైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వరాద ని అలా ఇచ్చిన ఎడల తనిఖీలు కట్టుబడితే వాహనాలు ఇచ్చినందుకు తల్లిదండ్రులపై చర్యలు తీసుకుం టామని అన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లల కు వాహనాలు ఇవ్వడం వల్ల వాహనాలను అతివేగంగా నడపడం వల్ల వాహనాలు ఏవైనా ఎదురుపడినప్పుడు అదుపు చేయలేక ఎక్కడ పడితే అక్కడ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతారని అలా ప్రమాదం జరిగినప్పుడు వారు మైనర్లు తెలిసిన యెడల వారి తల్లిదండ్రు లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ అన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు, మైనర్ పిల్లలకి చిన్న వయసు లో వాహనాలు ఇస్తే వారు రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని మైనర్ పిల్లలకి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అని అన్నారు. వాహనాలలో యువకులుత్రిబుల్ రైడింగ్, మొబైల్ మాట్లాడు తూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల న పలు ప్రమాదాలకు దారితీస్తుంది అన్నారు, వాహన దారులు ప్రతి ఒక్కరు కూడా పోలీస్ నిబంధనలు



పాటిస్తూ వారి కుటుంబ సభ్యుల ను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సురక్షితంగా గమ్యం చేరుకుంటారని వారు తెలిపారు, వాహనాలు తోలేటప్పుడు అతివేగం ప్రయాణించకుండా నెమ్మదిగా వాహనాలను నడపాలని వారు సూచించారు, అలాగే రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు, ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు నిలిపి ట్రాఫిక్ అంతరానికి గురికాకూడదని పలువురికి వాహనాల తనిఖీ అనంతరం సిఐ రాజగోపాల్ సూచించారు, వాహనాల తనిఖీలో డ్రైవర్ సుధాకర్, హెూంగార్డు ప్రకాష్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ కనుమ పోలేరమ్మకు గ్రామోత్సవ రథం బహుకరణ



బ్రహ్మంగారిమఠం మేజర్న్యూస్ : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఒక కిలోమీటరు దూ రంలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి బళ్లారి వాస్తవ్యులు క్రీ.శే. భీమినేని చిన్న ఈశ్వ రయ్య భీమనేని లక్ష్మీదేవి వీరి కుమారుడు భీమి నేని కాశీనాయుడు,లక్ష్మి గ్రామ ఉత్సవ రథమును బహుకరించారు. సందర్భంగా సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద రథముకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి పూజలు నిర్వ హించారు. వారి కుటుంబానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు శ్రీ కనుమ పోలేరమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ కార్యక్రమంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు వీరబ్రహ్మం స్వామి (బేస్తవారిపేట) అర్చకుడు పవన్ స్వామి , ఇటుకల పవన్ కుమార్ గౌడ్ ఉన్నారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ఇరువురు అరెస్టు



మైదుకూరు, మేజర్న్యూస్ : జిల్లా అటవీశాఖాధికారి వినీత్కుమార్, సబ్ డివిజన్ అటవీ అధికారి ఎన్.వి. దివాకర్ ఆదేశాల మేరకు వనిపెంట రేంజ్ పరిధిలోని నల్లమల రిజర్వు అడవిలోనికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారని సమాచారం మేరకు, వనిపెంట అటవీక్షేత్రాధికారి జె. ప్రణీతరావు ఆదేశాల మేరకు వనిపెంట రేంజ్ అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంత మంది దుండగులు ఎర్రచందనం చెట్లను నరికి, దుంగలుగా మార్చి వాటిని రవాణా చేయడానికి సిద్ధం చేస్తూ కనిపించారు. వారిలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా మిగిలిన వారు పారిపోయారు. అక్కడ దొరికిన 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని రేంజర్ తెలిపారు. పారిపోయిన వ్యక్తులను అరెస్టు చేయడానికి విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఇటువంటి అటవీ నేరాలకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కూంబింగ్ ఆపరేషన్లో డిఆర్వో అన్వర్ హుస్సేన్, బీట్ అధికారులు సుచరిత, గంగాధర్, ఈశ్వరమ్మ, మరియు ప్రొటక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# ఎస్కేఆర్, ఎస్కేఆర్ మహిళ కళాశాల ఎన్సిసి విద్యార్థి ఎస్ సుమియ గణతంత్ర దినోత్సవంలో పారేడ్కు ఎంపిక

## ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష




కడప, మేజర్న్యూస్: కడప నగరంలోని ఎస్కేఆర్, ఎస్కేఆర్ మహిళ కళాశాలలో బీకాం చదువుతున్న ఎస్ సుమీయ, జనవరి 26న ఢిల్లీలో జరగబోయే గణతంత్ర దినోత్సవంలో పరేడ్కు ఎంపిక అవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష మరియు ఎన్ సి సి సి, పి ఓ, డాక్టర్ బి స్వరూప విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థిని గతంలో కూడా గుంటూరు, హైదరాబాద్, చిత్తూరు, తిరుపతి ,కడపలలో అన్యూల్ క్యాప్స్ మరియు ప్రీ ఆర్ డి సి లలో పాల్గొని బెస్ట్ కాండేట్ ఇన్ ఢిల్లీ ను సంపాదించుకుంది. ఆర్ డి సి కి సెలెక్ట్ అవడం అనేది చాలా కష్టపూరితమై దని, ఢిల్లీకి సెలెక్ట్ అవడానికి ముందు ప్రీ ఆర్ డి సి-1,2,3, ఇలా అన్నిటిలోనూ సెలెక్ట్ అవుతూ, కష్టపడి పట్టుదలతో ఫైనల్ ఆర్ డి సి, ఢిల్లీకి సెలెక్ట్ అవడం చాలా సంతోషముగా ఉందని, ప్రస్తుతం ఢిల్లీ ట్రైనింగ్ లో ఉన్న ఎస్, సమియ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు ఎస్ సునియ ను అభినందించారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప,మేజర్న్యూస్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజుపాలెం మండలం అరగడ వేముల గ్రామానికి కు చెందిన సి. సరళ అరగడ వేముల జడ్పి హై స్కూల్ నందు ఆయా పోస్ట్ లో రిజాయిన్ చేసుకోవాలని అభ్యర్థించారు. కడప రాజారెడ్డి వీధికి చెందిన కె. పవన్ రామ్ సిద్దవటం మండలంలో తన తండ్రి కె.బాలాజీ సుకుమార్ ఎస్.జి. టీచర్ గా పనిచేస్తూ తేదీ 13-5-2021 మరణించారని కారుణ్య ఉద్యోగ నియామకం కొరకు ప్రతిపాదనలు



పంపాలని అభ్యర్థించారు. రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రాచంరెడ్డి మాధవి చౌక ధరల దుకాణం డీలర్ నియామక ప్రక్రియ క్రింద నోటిఫికేషన్ విడుదల అయిందని తనకు డీలర్ గా నియామకానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబుల మ్మ, డిఆర్డిఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వర్గాల మధ్య ఘర్షణ పలువురికి గాయాలు

చాపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నెర్రవాడ గ్రామంలో పిట్టి లక్ష్మి నారాయణ యాదవ్ వర్గీయులు మరియు చల్లా గంగయ్య వర్గీయుల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలయ్యాయి వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. ఎస్ఐ ఇచ్చిన వివరాల ప్రకారం నెరవాడ గ్రామంలో చల్లా గంగయ్య తన పొలంలో పెసర పంట వేసుకున్నాడు,అతని పొలం ప్రక్కనే పిట్టి పాపయ్య వరి పంట కోసుకొన్నాడు, వరి పొలంలో చేత్త అలాగే ఉండడంతో ఆదివారం చల్లా గంగయ్య తన పెసర పంటకు నీళ్లు పారకట్టు కొను క్రమంలో పిట్టి పాపయ్య వరికట్టలు తడిచినాయని వాదులాడు కోవడంతో ఇరువురికి సంబంధించిన వారికి దెబ్బలు తగలడంతో పిట్టి పాపయ్య వర్గీయలు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోను,,, చల్లా గంగయ్య వర్గీయలు కడప రిమ్స్ లోను చికిత్స పొందు తున్నారు,,ఇరువురిలో ఒక గాయపడిన పిట్టి సాయి కుమార్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చల్లా గంగయ్య యాదవ్ ఇంకా నలుగురిపైనా మరియు గాయపడిన చల్లా ప్రతాప్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిట్టి పాపయ్య ఇంకా నలుగురిపైన కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు... ఇంకా గొడవలు కాకుండా గ్రామంలో పోలీస్ బందో బస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చంద్రబాబు సొంత జిల్లాలో ఏనుగుల బెడద

**సొంత నియోజకర్గం కుప్పం లో ఏనుగుల బెడద నుండి ప్రజలను కాపాడాలి డాక్టర్ తులసి రెడ్డి**



వేంపల్లి, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లాలో ఇటీవల కాలంలో ఏనుగుల బీభత్సం ఎక్కువైందని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. అడవుల్లో ఆహారం నీరు లేకపోవడం కారణంగా ఏనుగుల గుంపులు మధ్య పోరాటం తలెత్తి అడవుల నుండి సమీపంలోని గ్రామాల్లోకి రావడం పంటల ధ్వంసం చేయడం కనిపించిన మనుషులను తొండంతో విసిరి చంపడం లేదా కాలుతో తొక్కి చంపడం చేస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కందులవారి పల్లి ఉప సర్పంచ్ టిడిపి మండల నాయకుడు రమేష్ చౌదరిని ఏనుగులు కాళ్లతో తొక్కి చంపడం బాధాకరమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కుప్పం పలమనేరు, పుంగనూరు, చంద్రగిరి నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఏనుగుల దాడులు తరచుగా జరుగుతున్నాయన్నారు. 2011 నుండి నేటి వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏనుగుల దాడిలో 22 మంది చనిపోయారన్నారు అనేకమంది గాయపడ్డారన్నారు. 233 ఎకరాలలో పంట నాశనమైందన్నారు ప్రజలకు కంటిమీద కునుకు లేదన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి ఈ సమస్య పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ పట్టుకొచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి ఏమో పదేపదే స్వర్ణాంధ్ర, సంతోష సంపద ఆంధ్ర అంటున్నారని అవి దేవుడెరుగు ముందు సొంత జిల్లాల్లో సొంత నియోజకవర్గ కుప్పంలో ఏనుగుల బెడద నుండి ప్రజలను రక్షించాలని అన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వేంపల్లె మేజర్‌న్యూస్:ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వేంపల్లి ఎస్సై తిరుపాల్ నాయక్ సూచించారు. సోమవారం ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన పలుచోట్ల కొందరిని పట్టుకొని ఫైన్లు విధించారు. నాలుగు రోడ్ల కూడలి, హనుమాన్ జంక్షన్, ఎన్టీఆర్ సర్కిల్, తదితర ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. త్రిబుల్ డ్రైవింగ్, లైసెన్సులు లేకుండా తిరుగుతున్న వారికి ఫైన్లు విధించి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. మెయిన్ సర్కిల్లో తోపుడు బండ్లు, టూ వీలర్స్, వాహనదారులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీని కలిసిన ఆర్‌జెడి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప ఆర్‌జెడి శ్యాముల్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని దృశ్యాలువతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ వారితో పలు విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి వారు తెలిపిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపడతానని ఆర్ జె డి కి హామీ ఇచ్చారు.

# సిపిఐ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈనెల 27, 28, 29 తేదీల్లో బద్వేల్ లో సిపిఐ జిల్లా రాజకీయ సైందాధిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కేశవ, పార్టీ సభ్యులకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు ప్రజలకు కూడు గూడు కోసం, బ్రిటిష్ వారి తో పోరాటం చేసి ప్రాణాలర్పించిన పార్టీ సిపిఐ అని అన్నారు. రైతాంగం కోసం ప్రాజెక్టుల కోసం, ప్రాణాలు బలిపెట్టిన పార్టీ అని , మన జిల్లాలో ఏ ప్రాజెక్టు కట్టాలన్న ముందుండి పోరాడిన పార్టీ, కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలని, పొద్దుటూరులో పాల కేంద్రం, పేపర్ మిల్లులు, చెన్నూరులో చక్కెర ఫ్యాక్టరీ, కడప బెంగళూరు రైలు మార్గం, గిద్దలూరు నుండి పోరుమామిళ్ల మీదుగా భాకరాపేట వరకు రైలు మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ వంక వాగు చెరువు రస్త అసైన్డ్ దేవాదాయ భూదాన ఇనాం భూములు అన్యాకాంతం కాకుండా కాపాడడం కోసం ముందుండి పోరాటం చేస్తామని, ప్రతి పేదవాడికి ఇంటి పట్టా, బంజర భూమి తదితర అంశాల పైన ఈ జిల్లా శిక్షణ తరగతుల్లో చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమముగా పోరాటం చేసి ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య, సఫా, పిరయ్య, నరసింహులు, వెంకటసుబ్బయ్య, చంద్ర నాయకులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**జేఈ శివ దినేష్**

వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలోని 33/11కె.వి. ఫీడర్లోని అన్ని ప్రాంతాల్లో మరమ్మతుల కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎపిఎస్‌పిడిపిఓల్ జెఈ శివ దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎస్.సి. తీసుకొని మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. కావున ఆ ఫీడర్ పరిధిలోని హనుమాన్ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వాసుపత్రి,హై స్కూల్,పులివెందుల రోడ్డు, టీటీడీ కళ్యాణ మండపం, పాత మార్కెట్, ఎంపీడీఓ, ఎమ్మార్వో ఆఫీస్,ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతాల్లో నేడు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. దీనిపై ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.


# కూలడానికి సిద్ధంగా ఉన్న లైట్ ఫోల్



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల లోని ఉలిమెల రోడ్డు గ్రీన్ సిటీ ఫ్లాట్స్ దగ్గర కూలడానికి సిద్ధంగా ఉన్న మెయిన్ లైన్ కలిగిన లైట్ ఫోల్ దీని వెంటనే బాగు చేయాలని వాహనచోదకులు మరియు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు నిత్యం రద్దీగా వెళ్లే రోడ్డు వెంబడి ఎక్కువ సిమెంట్ లారీలు చుట్టుపక్కల పల్లెప్రాంతం ప్రజలు ఎక్కువగా ఆ రోడ్డు వైపు ప్రయాణాలు చేస్తుంటారు కాబట్టి వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులు ఈ లైట్ ఫోల్ను వేయ్యాల అని ప్రజలు కోరుతున్నారు

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్**



కడప మేజర్‌న్యూస్ : జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తేదీ 20-1-2025 నుండి 31-1-2025 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవనంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో "ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు" గోడ పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తేదీ 20-1-2025 నుండి 31-1-2025 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలని అన్నారు. ఇందులో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందుల పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోపాటు డిఆర్‌ఓ విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, సీఈవో ఓబులమ్మ, డిపివో స్వరాజ్యాలక్ష్మి, వయోజన విద్య డిడి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షరాస్యతపై అవగాహన కల్గిఉండాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్**



కడప మేజర్‌న్యూస్ : సమాజంలో అందరికి జీత కాల అభ్యాసం యొక్క అవగాహన కలిగి ఉండాలని ప్రయోజనం పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం స్టిక్కర్ క్యాలెండర్, వాచకము, మార్గదర్శిని, అటెండెన్స్ రిజిస్టర్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ చిన్న తనంలో బడి చదువుకు నోచుకోని 15 ఏళ్ళు దాటిన వారికి చదవడం, రాయడం (క్రియాత్మక అక్షరాస్యత), ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలను నేర్పించి, వారు మెరుగైన జీవన ప్రమాణాలను సాధించేలా చేయడమే " ఉల్లాస్ " కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. (1) ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా పరిజ్ఞానం (2) జీవన నైపుణ్యాలు (క్రిటికల్ లైఫ్ స్కిల్స్) (3) వృత్తి నైపుణ్యాలు (4) ప్రాథమిక విద్య (5) నిరంతర విద్య, 5 లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోపాటు డిఆర్‌ఓ విశ్వేశ్వర నాయుడు,వయోజన విద్య డిడి ఎం. వెంకట సుబ్బారెడ్డి పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, సీఈవో ఓబులమ్మ, తదితరులు పాల్గొన్నారు.